క్లుప్తంగా

పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పరిశీలన


కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

సత్యవేడు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని, పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు మాట్లాడుతూ ప్రక్రియను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఓటింగ్ సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. తహసీల్దార్ రామాంజనేయులు, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె.రవి పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాధ్యం


కొత్తవీరాపురంలో ప్రచారం చేస్తున్న నవ్యాకిరణ్

ఏర్పేడు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో సంక్షేమ రాజ్యం సాధ్యమని తిరుపతి ఎంపీ గురుమూర్తి సతీమణి నవ్యాకిరణ్ తెలిపారు. ఆమె సోమవారం కొత్తవీరాపురంలో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగనన్న హయాంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసినట్లు వివరించారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎన్నికల్లో ఈవీఎంలో సీరియల్ నంబరు-1 ఫ్యాను గుర్తుపై బటన్ నొక్కి తిరుపతి ఎంపీగా గురుమూర్తిని, అలాగే సీరియల్ నంబరు-3 ఫ్యాను గుర్తుపై బటన్ నొక్కి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గాండ్ల శివకుమార్, సురేష్, మురగయ్య, ప్రభు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో సోమవారం ఆ సంస్థ వ్యవస్థాపకుడు, కార్యదర్శి గుత్తా మునిరత్నం తృతీయ వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 160 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. 31 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 60 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఎనిమిది మంది ఇంటి వద్దే ఓటు


బుచ్చినాయుడుకండ్రిగలో ఇంటి వద్ద ఓటు వేయిస్తున్న అధికారులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఎనిమిది మంది ఇంటివద్ద ఓటును సోమవారం వినియోగించుకున్నట్లు సెక్టోరియల్ అధికారి రమణయ్య తెలిపారు. ముందుగా దివ్యాంగులు, 85 ఏళ్లు నిండిన వారి ఇళ్లకు వెళ్లి ఓటు ఎలా వేయాలో అధికారులు వారికి వివరించడంతో వారు రహస్యంగా ఓటు వేశారు. బీఎల్ఓలు పాల్గొన్నారు.

జీతాల కోసం నిరసన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 28 గ్రామ పంచాయతీలలోని గ్రీన్ అంబాసిడర్లకు కేంద్ర ప్రభుత్వం రెండేళ్లుగా జీతాలు ఇవ్వడం లేదని సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను లెక్క చేయకుండా పారిశుధ్య పనులను చేశామని వాపోయారు. అనంతరం ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ నేత కత్తిధర్మయ్య పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతం

సత్యవేడు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏడు మండలాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్ ప్రశాంతంగా జరిగింది. నియోజకవర్గపరిధిలో 1,366 మంది పోస్టల్ ఓటర్లు ఉండగా ఆదివారం 779 మంది, రెండవరోజు సోమవారం 427 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 88శాతం పోలింగ్ నమోదైంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు చేశామని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

క్రీడలతో వికాసం

రేణిగుంట : క్రీడలతో శారీరక, వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని మోహన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వాహకులు కిషోర్ తెలిపారు. రేణిగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం మోహన్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. తిరుపతికి చెందిన కిషోర్, ప్రశాంత్ జట్టు విజేతగా నిలవగా, రేణిగుంటకు చెందిన కరీం, సుధాకర్ జట్టు రన్నర్‌గా, పిచ్చాటూరుకు చెందిన మధు, కార్తీక్ జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు షీల్డులు అందజేశారు. సురేష్, రంగా, సుధ, కరీం, కృష్ణయ్య, నగేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను మళ్లీ తెచ్చుకుందాం

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- ఏర్పేడు మండలంలో విస్తృత ప్రచారం


బండారుపల్లిలో మాట్లాడుతున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి సంక్షేమ పాలనను తెచ్చుకుందామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన సోమవారం ఏర్పేడు మండలం బండారుపల్లి, మన్నసముద్రం, మోదుగులపాలెం, కొత్తవీరాపురం, కోబాక, అంజిమేడు, ఇసుకతాగేలి, పాతవీరాపురం, మాధవమాల, సీతారాంపేట, ఏర్పేడు, ఆమందూరు, మేర్లపాక, చిందేపల్లి గ్రామాల్లో రోడ్ షో చేశారు. ఆయనకు ప్రతి గ్రామంలోనూ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలన దేశానికే ఆదర్శమన్నారు. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో అమోఘమైన వైద్య సేవలతో ఎంతో మంది ప్రాణాలను కాపాడినట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా సంక్షేమ పథకాలను అందించారని చెప్పారు. నాడు ఇళ్లల్లో దాక్కున్న చంద్రబాబు, టీడీపీ నాయకులు అధికారం కోసం ఇప్పుడు మోసపూరిత హామీలతో వస్తున్నారని, వారిని నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి వైఎస్సార్ సీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సర్పంచ్‌లు జీవిత, బుజ్జమ్మ, మోహన్‌రెడ్డి, గురవమ్మ, జయముని, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, లోకనాథరెడ్డి, మునికృష్ణారెడ్డి, పరమాల చంద్రశేఖర్, గాలి గుణశేఖర్ నాయుడు, చెంగల్రాయులు, సురేష్, రాజేంద్ర, చెంగయ్య, కృష్ణయ్య, భాస్కర్‌రెడ్డి, పత్రా సిద్ధయ్య, గురునాథం, కేశవులురెడ్డి, రాంబత్తెయ్య, రాజులపాలెం రమేష్, ప్రభు పాల్గొన్నారు.

రజకుల సంక్షేమానికి కృషి చేస్తా

శ్రీకాళహస్తి: రజకుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుతో కలిసి కైకాలవారి సత్రంలో రజకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాను ఈసారి ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రజకులకు ఆధునిక వసతులతో దోబీఘాట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భరద్వాజ సదన్ వద్ద రజకులకు 30 సెంట్ల భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు పగడాల రాజు, లత, జయశ్యామ్, బాలసుబ్రమణ్యం, పాకాల రమేష్, మనోహర్, మురళీ, బాబు, భాస్కర్, మునిశేఖర్, మునికుమార్, చంద్ర, శ్రీనివాసులు, రవి, మునస్వామి, రామమూర్తి, బాలాజీ, శేఖర్, ప్రభాస్, మునికుమార్ మస్తాన్, బత్తినయ్యా, శివకుమార్, పద్మనాభం, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండగా ఉంటా

ఆటో కార్మికులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారకశ్రీనివాసులుతో కలిసి శ్రీకాళహస్తిలోని మహేష్ కల్యాణ్ సదన్‌లో అమాన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికులకు అండగా నిలిచింది జగనన్న ప్రభుత్వమేనన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆటో కార్మికులను అసలు పట్టించుకోలేదన్నారు. జగనన్న అనేక పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. జగనన్నపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం మీకే సాధ్యంమన్నారు. మళ్లీ జగన్న ప్రభుత్వం వస్తుందని, శ్రీకాళహస్తిలో ఆటో కార్మికులఎకు ఆటోనగర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మరోసారి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా గురుమూర్తిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పగడాల రాజు, పఠాన్ ఫరీద్, ఆటో హమీద్, వైఎస్సార్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్, ఉస్మాన్‌బాషా, జులేషా, నారాయణ, అరుణ్‌కుమార్, హుస్సేన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న పార్టీ నాయకులు , మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం


ఎంపీటీసీ జువ్వల ధనుంజయరెడ్డి

రేణిగుంట: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించడం ఖాయమని ఎంపీటీసీ జువ్వల ధనుంజయరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం గాజులమండ్యంలో ప్రచారం చేశారు. గురవరాజుపల్లి ఎస్టీ కాలనీలో సర్పంచ్ షైనాజ్‌బీ, దేవరపల్లి రహీం, మిట్టపల్లి శంకర్‌రెడ్డి ప్రచారం చేశారు. రేణిగుంటలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషంఉప సర్పంచ్ ఇర్ఫాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు రసూల్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఖదీర్, రఫీ తదితరులు ప్రచారం చేశారు. రామకృష్ణాపురంలో పొన్నేపల్లి ప్రకాష్ ప్రచారం చేశారు. తూకివాకంలో సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందరావు ప్రచారం చేశారు. చెంగారెడ్డిపల్లిలో ప్రకాష్, సందీప్‌రెడ్డి ప్రచారం చేశారు.

వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలను ఇస్తున్న వలంటీర్లు


రాజీనామా పత్రాలతో కారణి వలంటీర్లు


వరదయ్యపాళెం: రాజీనామా పత్రాలను చూపుతున్న చిలమత్తూరు వలంటీర్లు

పిచ్చాటూరు: మండలంలోని ఎస్ఎస్‌బీ పేట, రామగిరి సచివాలయాలకు చెందిన ఏడుగురు వలంటీర్లు తమ ఉద్యోగానికి సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ శ్రీనివాసులుకు అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ఎస్ఎస్‌బీ పేట సచివాలయానికి చెందిన సతీష్, బాలాజీ, జయలక్ష్మి, పవిత్ర, మల్లిక, రామగిరి సచివాలయం ఆదవికండ్రిగ గ్రామానికి చెందిన వసంత్‌కుమార్, ప్రియ ఉన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: కంచనపుత్తూరు కారణి గ్రామానికి చెందిన ఎనిమిది మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సోమవారం ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డికి అందజేశారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: మండలంలోని చిలమత్తూరు, రాచర్ల, చిన్న పాండూరు, వరదయ్యపాళెం, అంబూరు, సంతవేలూరు గ్రామాలకు చెందిన పలువురు వలంటీర్లు రాజీనామా పత్రాలను మండల ఈఓపీఆర్డీ చిరంజీవికి అందజేశారు. స్వచ్ఛందంగా తమ రాజీనామాలను అందజేసి జగనన్న ప్రభుత్వ విజయానికి కృషి చేస్తామన్నారు.

మరోసారి పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం

శ్రీకాళహస్తి: పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేని వారు 7, 8వ తేదీల్లో డ్యూటీ పాస్ చూపించి ఓటు వేయవచ్చని ఆర్వో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉద్యోగులు స్కిట్ కళాశాలలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని సూచించారు. శ్రీకాళహస్తికి సంబంధించి 2,367 పోస్టల్ బ్యాలెట్లకు గాను 2,199 ఓట్లు పోల్ అయినట్లు వెల్లడించారు. 168 మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

గుత్తా మునిరత్నం సేవలు చిరస్మరణీయం

రేణిగుంట: రాస్ ప్రధాన కార్యదర్శి గుత్తా మునిరత్నం సేవలు చిరస్మరణీయమని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలి రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం గుత్తా మునిరత్నం మూడో వర్ధంతిని నిర్వహించారు. కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కరోనా కాలంలో మీరెక్కడ?


సామాను శ్రీధర్‌రెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

శ్రీకాళహస్తి: నాలుగున్నరేళ్లు హైదరాబాద్‌లో ఉన్న నాయకులు ఇప్పుడు ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం శ్రీకాళహస్తికి వచ్చారని బియ్యపు శ్రీవాణిరెడ్డి ఆరోపించారు. ఆమె సోమవారం సోదరుడు సామాను శ్రీధర్‌రెడ్డితో కలిసి శ్రీకాళహస్తిలోని 35వ వార్డులో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రజలకు సేవ చేశామని గుర్తుచేశారు. లాక్‌డౌన్‌లో హైదరాబాద్‌లోని ప్యాలెస్‌లో కూర్చుని సందేశాలు ఇచ్చారని విమర్శించారు. ఎన్ఆర్ఐలు కొంతమంది వచ్చి టీడీపీకి ఓటు వేయాలని చెబుతున్నారని, కరోనా సమయంలో ప్రజలు ఎందుకు గుర్తుకు రాలేదు అని ప్రశ్నించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలతో ఉన్నవారే నిజమైన నాయకులని హితవుపలికారు. తమకు మంచి చేసిన వారికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. వయ్యాల కృష్ణారెడ్డి, పార్థసారథిగౌడ్, ప్రకాష్‌గౌడ్, చిరంజీవిరెడ్డి, దాముదెడ్డి, జ్యోతిరెడ్డి, గిరిగౌడ్, సురేష్‌గౌడ్, చంద్రగౌడ్, హరిగౌడ్ పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటు వేసి గెలిపించండి


కంచనపుత్తూరులో..

బుచ్చినాయుడుకండ్రిగ: కంచనపుత్తూరు గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ గురవయ్య ఆధ్వర్యంలో సోమవారం జగనన్న కోసం సిద్ధం కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని తెలిపారు. రాజీనామా చేసిన వలంటీర్ సాయిలక్ష్మి పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం చైతన్య భాను..

నారాయణవనం: మండలంలోని పలు గ్రామాల్లో తన భర్త నూకతోటి రాజేష్‌ను గెలిపించాలని చైతన్యభాను ప్రచారం సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సత్యవేడు ఎమ్మెల్యేగా నూకతోటి రాజేష్‌ను, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.


చిలమత్తూరులో నేతలు ..

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: కారిపాకం, చిలమత్తూరు, ముస్లింపాళెం, బత్తలవల్లం తొండూరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి జగన్ కోసం సిద్ధం కరపత్రాలను అందజేసి జగనన్న ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి బందిల సురేష్, మండల యూత్ కన్వీనర్ వినోద్‌యాదవ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్, మండల కో–ఆప్షన్ సభ్యుడు సిద్ధిక్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ ప్రభాకర్, సర్పంచులు అలీ, రమణయ్య, నేతలు శిబిచక్రవర్తి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


నారాయణవనంలో చైతన్య భాను ప్రచారం

నిత్యాన్నదానానికి రూ.5 లక్షల విరాళం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన శశాంక్ పల్లమాల, మంజులనాయుడు కుటుంబ సభ్యులు రూ.5 లక్షల విరాళం ఇచ్చారు. ఈ మేరకు నగదును సోమవారం ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అధికారులు స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించి గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులతో ఆశీర్వచనం ఇప్పించారు. తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు.

సంక్షేమ ప్రదాత జగనన్నను ఆదరించండి


వీకేపాళ్యెంలో నూకతోటి రాజేష్ ప్రచారం


గజమాలతో రాజేష్‌కు స్వాగతం

నారాయణవనం: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సంక్షేమ ప్రదాత జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని సత్యవేడు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలోని వీకే పాళ్యెం, నారాయణవనం, కీళగరం, బొప్పరాజుపాళ్యెం, కొండలచెరువు పంచాయతీలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తమ గ్రామానికి వచ్చిన నూకతోటి రాజేష్‌కు ఘనస్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మద్దిల గురుమూర్తిని గెలిపించాలని నూకతోటి రాజేష్ ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ సాకరకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పొన్నుస్వామి, రవి, మణిరెడ్డి, సర్పంచ్‌లు ధర్మలింగ, భూపాల్ రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, నాగూరు, రామ్మూర్తి, గుణశేఖర్, నేతలు అన్నాదొరై, వెంకటరమణ, తులసిముని, గురుస్వామి, శంకరయ్య, సుబ్రమణ్యం, భోగా చెంచయ్య, సారకాయలు, మనోహర్, హేమచంద్రారెడ్డి, ఆటో బాల, శరవణ, ఏలుమలై, రాజా, ఏసు, కేశవులు, ఆర్ముగం, అయ్యప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు నూకతోటి ప్రచారం

సత్యవేడు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మంగళవారం మండలంలో ప్రచారం నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండల కన్వీనర్ కె.సుశీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజాదరణను ఆజన్మాంతం మరువం


వెంకటాపురం పంచాయతీలో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి



రేణిగుంట: ప్రచారంలో అడుగడుగునా ప్రజలు చూపుతున్న ఆదరణ, ఆప్యాయతలను ఆజన్మాంతం మరువబోమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. ఆమె సోమవారం రేణిగుంట మండలం వెంకటాపురం, అన్నాసామిపల్లిలో ప్రచారం చేశారు. ఆమెకు పార్టీ నాయకులు ఆమెకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. తన భర్త, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్ట,సుఖాల్లో తోడుగా ఉన్నారని పేర్కొన్నారు. తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. కరోనా సమయంలో ఇంటింటికీ నిత్యావసర వస్తువులు అందజేసి ఆదుకున్నట్టు వివరించారు. ఎన్నికల్లో బొజ్జల కుటుంబానికి ఓటు వేస్తే ఏ పని కావాలన్నా పక్క రాష్ట్రానికి ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. రేణిగుంట ప్రజలు మళ్లీ నిండైన దీవెనలతో ఆశీర్వదించి తన భర్తను గెలిపించాలని కోరారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందుకున్న పేద ప్రజలే వైఎస్సార్ సీపీకి స్టార్ క్యాంపైనర్లని అన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, పేరూరు మునిరెడ్డి, సర్పంచ్ సుశీల, వైస్ ఎంపీపీ భారతి, శ్రీనివాసయాదవ్, పేరూరు పురుషోత్తంరెడ్డి, యోగేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి, రాజ, బాలాజీ, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మునిరత్నం, ముచ్చేలి కృష్ణారెడ్డి, కె.సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ వెంకటమ్మ, పట్టాభి, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల సర్వతోముఖాభివృద్ధి


రేణిగుంట : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం


శ్రీకాళహస్తి : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి

రేణిగుంట: జగనన్నతోనే బడుగు, బలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆయన సోమవారం రాత్రి గుత్తివారిపల్లిలో ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు చేశాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని గుర్తుచేశారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, లోకనాథరెడ్డి, మునిరెడ్డి, చీరాలరెడ్డి, వెంకటరమణారెడ్డి, సర్పంచ్ మంజుల, కుమార్ పాల్గొన్నారు.

జగన్‌తో రాష్ట్రం అభివృద్ధి

శ్రీకాళహస్తి(తొట్టంబేడు): రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. ఆయన సోమవారం శ్రీకాళహస్తి మండలం చిన్నమిట్టకండ్రిగలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. నేతలు రత్నంరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, బాలాజీ, భరత్‌రెడ్డి, షణ్ముగంరెడ్డిపాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తును మార్చేది ఓటే



ఓటుహక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తపస్య స్కూల్ విద్యార్థులు

రేణిగుంట: రాష్ట్ర భవిష్యత్తును మార్చేది ఓటేనని రేణిగుంట డాక్టర్ బషీర్స్ తపస్య స్కూల్ ఎండీ విక్రమ్‌శాలి తెలిపారు. రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం విద్యార్థులతో కలిసి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. విమాన ప్రయాణికులు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మాక్ పోలింగ్ నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ కె.అనూష, ఏఓ మాధవి, ఎయిర్‌పోర్ట్ అధికారులు పాల్గొన్నారు.